# చైన్ మిషన్లకు భలే డిమాండ్

వరి పంటను కోస్తున్న చైన్ మిషన్

చైన్ మిషన్ కోసం ఎదురు చూస్తున్న రైతులు

- రైతుల పడిగాపులు
- పంట కోతల ఆలస్యం
- గంటకు రూ.3300 నుంచి 3500

దస్తురాబాద్, డిసెంబర్ 21 : వ్యవసాయ రంగంలో ప్రతి సంవత్సరం నూతన మార్పులు వస్తున్నాయి. కూలీల కొరత వల్ల రైతులు యంత్రాలపై ఎక్కువగా ఆధారపడు తున్నారు. ప్రస్తుతం వానకాలం సీజన్‌లో ఒకే సారి వరి పంట కోతకు రావడంతో కోత యంత్రాలకు భలే డిమాండ్ పెరిగింది. వానకాలం సీజన్‌లో వ్యవసాయ భూములు బురదగా ఉంటాయి. టైర్లు పంట కోసే సమయంలో దిగబడు తాయి. టైర్ల వరి కోత యంత్రం పంట కోయడానికి సాధ్యం కాదు. అందులో ఇంకా చైన్ మిషన్లకు డిమాండ్ పెరిగింది. వీటి కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. చైన్ మిషన్ కోసం దాదాపు 10 రోజుల కంటే ఎక్కువ వేచి చూస్తున్నారు. యాజమాన్ల, మునీంల వద్దకు వెళ్లి రైతులు నగదు, అడ్వాన్స్ చెల్లిస్తున్నారు. దీంతో మిషన్‌ను పంపి ఆ రైతు పంటను కోయిస్తున్నారు. దీంతో రైతులు చైన్ల మిషన్ల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పెరిగిన డిమాండ్..**

వరి ధాన్యం కోతలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాములుగా టైర్ల మిషన్ సాయంతో వరి కోతలను రైతులు చేపట్టేవారు. ప్రస్తుతం హార్వేస్టర్లు కంటే చైన్ మిషన్ల వినియోగమే ఎక్కువ ఉంది. చైన్ మిషన్లకు డిమాండ్ పెరిగింది.గతంలో కంటే రూ 500 నుంచి రూ 1000 వరకు ఎక్కువ పెరిగింది.ప్రస్తుతం గంటకు రూ 3200 నుంచి రూ. 3500 వరకు చెల్లిస్తున్నారు.

**అడ్వాన్స్ ఇస్తేనే మిషన్లను పంపుతున్నారు..**

చైన్ మిషన్ల కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. అడ్వాన్స్ డబ్బులు చెల్లిస్తేనే పంటను కోస్తున్నారు. చైన్ మిషన్లు అందుబాటులో లేకపోవడంతో పంటల కోత ఆలస్య మవుతుంది. వరి ధాన్యం లేటుగా చేతికి వస్తుంది. కూలీలు కొరతతో చాలా మంది రైతులు హార్వేస్టర్ల వైపు చూస్తున్నారు. ప్రస్తుతం చైన్ మిషన్లకు డిమాండ్ పెరిగింది. గంటకు రూ.3300 నుంచి రూ. 3500 వరకు తీసుకుంటున్నారు.

- దేశామేణి రాజశేఖర్, రైతు(దస్తురాబాద్)

# ఘనంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

ఖానాపూర్, డిసెంబర్ 21 : ఖానాపూర్‌లో గురువారం అయ్యప్ప స్వాములు, భక్తులు ఆరట్టు ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయంలో పూజలు చేసి స్వామి వారి ఉత్సవ మూర్తి పల్లకీ సేవను ప్రారంభించారు. గోదావరి నది వరకు శోభాయాత్ర కొనసాగింది. అనంతరం స్వామి వారి తెప్పోత్సవాన్ని కనుల పండువగా నిర్వహిం చారు. అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి గోదావరిలో ప్రత్యేక పూజలు చేశారు. స్వాములు, భక్తులకు ఆలయ కమిటీ అధ్వ ర్యంలో అన్నదానం నిర్వహించారు. రాము నాయక్, సింగాపూర్ రాజన్న, అయ్యప్ప భక్తులు, స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఖానాపూర్ : గోదావరిలో స్వామి వారికి పంచామృతాభిషేకం చేస్తున్న అయ్యప్ప స్వాములు

**భక్తిశ్రద్ధలతో పడిపూజ**

భైంసా, డిసెంబర్ 21 : భైంసాలో బుధవారం రాత్రి నిర్మల్ చౌరస్తా వద్ద అయ్యప్ప మహా పడిపూజ డా. అనిల్ వైభవంగా నిర్వహించారు. గురుస్వామి మంత్రి సాయి నాథ్, కుంట శీను, సందీప్ బండారి ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. మహా గణపతి, సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వామికి మూడు గంట లకు పైగా పడిపూజ నిర్వహించారు. నరేశ్ స్వామి ఆధ్వర్యంలో ఆట పాటలతో నృత్యం వేశారు. అయ్యప్ప భక్తులు, వైద్యులు, తదితరులు హాజరయ్యారు.


భైంసా : పూజలు నిర్వహిస్తున్న డా. అనిల్

# దత్త జయంతికి ఆలయం ముస్తాబు

ముస్తాబైన సాయిబాబా ఆలయం

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 21 : నిర్మల్‌లోని గండిరామన్న ఆలయం దత్త జయంతి సందర్భంగా ముస్తా బైంది. ఈ నెల 24 నుంచి 26 వరకు మూడు రోజుల పాటు ఘనంగా వేడుకలు నిర్వహిం చనున్నారు. ఇందుకు గానూ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉదయం ఐదున్నర గంటల నుంచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ఈ నెల 19 నుంచి 25 వరకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించే మహా పారాయణానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ట్రస్టీ చైర్మన్ లక్కాడి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. షిరిడి నుంచి ప్రత్యేకంగా సాయి పాదుకలు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు.

# కుస్తీ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపిక

దస్తురాబాద్, డిసెంబర్ 21 : మండలంలోని దేవునిగూడెం గ్రామానికి చెందిన తాటికొండా సందీప్ అనే విద్యార్థి జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యాడు. ఎస్‌జీఎఫ్ (అండర్-19) 67వ రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలు హైదరాబాద్‌లో ఈ నెల 18, 19, 20 తేదీల్లో జరిగాయి. ఈ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి పాల్గొని బంగారు పతకాన్ని సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాడు. ప్రస్తుతం తాటికొండ సందీప్ మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలోని ఎంజేపీలో ఇంటర్ సెంకడియర్(సీఈసీ) చదువుతున్నాడు. సందీప్‌ను డీఐఈవో శైలజ, డిప్యూటీ ఎస్వో శ్రీకాంత్ రెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బాబూరావు, కుస్తీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గొడిసెల రాజేశం, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

తాటికొండ సందీప్‌ను అభినందిస్తున్న డీఐఈవో శైలజ, డిప్యూటీ ఎస్వో శ్రీకాంత్ రెడ్డి

# అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

గొడిసెర్యాల విచారణ చేపట్టిన డీఎస్పీ గంగా రెడ్డి

దస్తురాబాద్, డిసెంబర్ 21 : గొడిసెర్యాల గ్రామంలో అట్రాసిటీ కేసు నమోదు కాగా గురువారం డీఎస్పీ గంగారెడ్డి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద మనుషుల, గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టి వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. పలు రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసు లు పెండింగ్‌లో లేకుండా చూడాలని సూచించారు. లోక్ ఆదాలత్‌కు హాజరై కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. ప్రతి వాహన దారుడు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. గొడిసెర్యాల ఉప సర్పంచ్ ఒడిసే మాణిక్ రావు,ఖానాపూర్ సీఐ డీ మోహన్, ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది ద్వైకర్, శ్రావణ్ కుమార్, సురేందర్ తదితరులు ఉన్నారు.

## రుచికర భోజనమందించాలి

ముధోల్, డిసెంబర్ 21 : పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో సురేశ్‌బాబు అధికారులను సూచించారు. గురువారం తరోడా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, కిచెన్ గార్డెన్, ఉర్దూ పాఠశాలను పరిశీలించారు. అనంతరం భోజనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఏపీవో శిరీష ఉన్నారు.

భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

## ఇంకుడు గుంతలపై అవగాహన కల్పించండి

కుభీర్, డిసెంబర్ 21 : సామాజిక ఇంకుడు గుంతలను ప్రతి ఒక్కరూ నిర్మించుకునేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలని డీఆర్డీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం కుభీర్‌లోని ఐకేపీ కార్యాలయంలో ఈజీఎస్, ఐకేపీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంకుడు గుంతల నిర్మాణంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు రాంనాయక్ తండాలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఏపీవో హరిలాల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

# ఆర్‌అండ్‌బీ రోడ్లకు నిధులు కేటాయించండి

ఆర్ అండ్‌బీ సీఈతో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, డిసెంబర్, 21 : ముధోల్ నియోజకవర్గంలోని ఆర్ అండ్ బీ రోడ్లకు నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ శాఖ సీఈ మోహన్ నాయక్‌కు ఎమ్మెల్యే రామారావు పటేల్ విన్నవించారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు రోడ్లు, ప్రతిపాదనలను అందించారు. అధికారులతో సర్వే నిర్వహించి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్ బాబు, నాయకులు సాంప్లీ రమేశ్, సోలంకి భీంరావు, పండిత్‌రావు, రజాక్, నాయకులు, తదితరులు ఉన్నారు.

# ఎస్ఐపై చర్య తీసుకోవాలి

నిర్మల్‌టౌన్, డిసెంబర్ 21 : నిర్మల్ జిల్లాలోని నర్సాపూర్(జీ) ఎస్ఐపై చర్య తీసుకోవాలని రైతు సంఘం నాయకులు గురువారం డీఆర్వో లోకేశ్‌కు వినతి పత్రం అందజేశారు. నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధి లోని చాక్‌పెల్లి గ్రామం వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మరిణిస్తే ఇప్పటి వరకు కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఎస్ఐపై తగిన చర్యలు తీసుకో వాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు నూతన్‌కుమార్, తిరుపతి, మురళి మోహన్ తదితరులు ఉన్నారు.

డీఆర్వో లోకేశ్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

## డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

భైంసా, డిసెంబర్ 21 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు యూ. గంగాధర్‌కు కాకతీయ విశ్వ విద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎం సుధాకర్ పేర్కొన్నారు. కాకతీయ విశ్వ విద్యాలయం రిటైర్డు ప్రొఫెసర్ డా. పీ. నర్సింహరావు పర్యవేక్షణలో అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ ల్యాండ్ డిస్ట్రి బూషన్ ఇన్ తెలంగాణ ఏ స్టడీ ఆఫ్ ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ వచ్చిందన్నారు. ఈ సందర్భంగా పలువురు అతడిని అభినందించారు.

యూ గంగాధర్

## చెక్ పవర్ తొలగింపు

కడెం,డిసెంబర్ 21 : మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ చెక్ పవర్‌ను తొలగించి ప్రత్యామ్నాయంగా బానావత్ దశరథ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ జే రాజమణి, ఎంపీవో ఉపేందర్, కార్యదర్శి ఫేరోజ్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 'విశ్వకర్మ యోజన'ను సద్వినియోగం చేసుకోవాలి

ముధోల్, డిసెంబర్ 21 : ప్రజలు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు తాటివార్ రమేశ్ సూచించారు. ముధోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 18 రకాల కులస్తులు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, పాన్‌కార్డ్, రేషన్ కార్డు, బ్యాంకు వివరాలు, మొబైల్ నంబర్‌ను జతపర్చాలని పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నాయకులు కోరి పోతన్న, శ్రీనివాస్, జీవన్, సంగోళ్ల పోతన్న న్నారు.

## యువకుడి ఆత్మహత్య

సారంగాపూర్, నవంబర్ 21 : మండలంలోని స్వర్ణ గ్రామ శివారులో గురువారం పురుగుల మందు తాగిఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ వసంత్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిన్వట్ తాలూకా, నందుగావ్ గ్రామానికి చెందిన టర్పే తుకారం (35) సోన్ మండలం న్యూవెల్మల్ బొప్పారం గ్రామానికి చెందిన పెద్దోళ్ల గంగారెడ్డి వద్ద వ్యవసాయ కూలీగా పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. తుకారం తాగుడుకు బానిస అయ్యాడు. జీవితం మీద విరక్తి చెంది పురుగుల మందు తాగి స్వర్ణ గ్రామ శివారులో ఆత్మహత్య చేసుకున్నాడు. ఏఎస్ఐ వసంత్ చేరుకొని పంచనామా నిర్వహించారు. తుకారం భార్య టర్పే సవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

## వైభవంగా ఆలయ వార్షికోత్సవం

కుంటాల, డిసెంబర్ 21 : మండల కేంద్రంలోని వీరాంజనేయ ఆలయ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఉదయమే ఆలయ సమితి సభ్యులు, భక్తులు అభిషేకం, అర్చన పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం

సోన్, డిసెంబర్ 21 : నిర్మల్ మండలం ముఠాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం బహుమతులను అందించారు. క్రిస్మస్ సందర్భంగా నిస్సీ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ బహుమతులను అందించినట్లు తెలిపారు. సర్పంచ్ ఆదుముల్ల గంగన్న, హెచ్ఎం సుధాకర్, పీఈటీ డేవిడ్, నాయకులు గాండ్ల గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చింతల్‌బోరి ప్రభుత్వ పాఠశాలలో మ్యాథ్స్ డే

భైంసాటౌన్, డిసెంబర్ 21 : మండలంలోని చింతల్‌బోరి ప్రభుత్వ పాఠశాలలో మ్యాథ్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆంగ్ల అక్షరాలతో మ్యాథ్స్ రూపంలో కూర్చున్నారు. విద్యార్థులు 1729 ఆకారంలో కూర్చున్నారు.

1729 ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

# నల్ల బ్యాడ్జీలతో బీజేపీ నేతల నిరసన

నిర్మల్ టౌన్, డిసెంబర్ 21 : పార్లమెంట్‌లో కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై విధించిన సస్పెండ్‌ను ఎత్తివేయాల ని భారత ఉపరాష్ట్రపతిని అవమానపరిచేలా చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ తగిన చర్యలు తీసుకుకోవాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలను పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అంజికుమార్ మాట్లాడుతూ భారత ఉప రాష్ట్రపతిని అగౌరవ పరిచే విధంగా రాహుల్‌గాంధీ వీడియో చిత్రీకరించడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. నాయకులు అయ్యన్నగారి రాజేందర్, రాజేశ్వర్‌రెడ్డి, భూమయ్య, అరవింద్ పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపుతున్న బీజేపీ నాయకులు

**ఖానాపూర్‌లో..**

ఖానాపూర్, డిసెంబర్ 21: ఖానాపూర్‌లోని పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ నాయకులు మూతికి నల్ల గుడ్డలు ధరించి గురువారం నిరసన వ్యక్తం చేశారు. నాయిని సంతోష్, ఆకుల శ్రీనివాస్, అంకం మహేందర్, టేకు ప్రకాశ్, బుచ్చన్న, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కుభీర్‌లో..**

కుభీర్, డిసెంబర్ 21 : బీజేపీ నాయకులు తహసీల్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పండిత్ జాదవ్, మండల నాయకులు ఉన్నారు.

**కుంటాలలో..**

కుంటాల, డిసెంబర్ 21 : పార్లమెంట్ ఆవరణలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్‌పై వ్యంగంగా మాట్లాడి అవమానించిన టీఎంసీ, కాంగ్రెస్ ఎంపీలు క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఎంపీపీ అప్క గజ్జారాం, తాటి శివ, జక్కుల గజేందర్, కళ్యాణి గజేందర్, పసుల నవీన్, భోగ గోవర్ధన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

# రామాలయంలో ప్రతిష్ఠాపన ఉత్సవాలు

సోన్, డిసెంబర్ 21 : నిర్మల్ మండలం ముజ్గి గ్రామంలో నూతనంగా నిర్మించిన కల్యాణ రామాలయంలో ప్రతిష్ఠాపన కార్యక్రమాలు రెండో రోజు గురువారం ఘనంగా నిర్వహిం చారు. అర్చకులు ఫణితుల ప్రవీణ్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ పొలాస రాజమణి మల్లేశ్‌తో పాటు వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న పురోహితులు

# పకడ్బందీగా ఓటర్ల నమోదు చేపట్టాలి

కుంటాల, డిసెంబర్ 21 : ఓటర్ల జాబితా ముసాయిదాపై గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నర్సాపూర్ (జీ), కుంటాల మండలాల బీఎల్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు నమోదు చేయాలని, బీఎల్‌వో యాప్ ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకొని వివరాలు నమోదు చేయాలని జిల్లా మాస్టర్ ట్రైనర్ ఎం ఎల్లన్న పేర్కొన్నారు. ఓటర్ల ప్రాముఖ్యత తెలియజేసేం దుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచిం చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్, డీటీ నరేశ్ గౌడ్, ఆర్ఐలు అడెల్లు, సుమలత, ఆదర్శ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న బీఎల్వోలు